క్లుప్తంగా

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని జనవి జ్ఞాన వేదిక ఆరోగ్య విభాగం జిల్లా కన్వీనర్ డాక్టర్ చక్రధర్ తెలిపారు. స్థానిక స్కాలర్స్ హైస్కూల్‌లో శనివారం జేవీవీ, ఇన్నర్ వీల్ సంయుక్త ఆధ్వర్యంలో 'యువత–ఆరోగ్యం' సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తీసుకోకూడదని తెలిపారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ కార్యదర్శి ఉషారాణి, జేవీవీ పట్టణ ఉపాధ్యక్షులు హేమలత, అక్షత, హెడ్ టీచర్ రాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయించండి

పోరుమామిళ్ల : బద్వేలు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రవి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు శనివారం వినతిపత్రం ఇచ్చారు. శనివారం పోరుమామిళ్లకు వచ్చిన ప్రవీణ్ ప్రకాష్‌ను కలసిన రవి బద్వేలులో ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు కట్టలేక పేద, మధ్య తరగతి విద్యార్థులు ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. అక్కడ ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేస్తే ఎన్నో గ్రామాలకు, వేలాదిమంది విద్యార్థులకు మేలు చేసినవారవుతారన్నారు. నియోజకవర్గంలో ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీ తీవ్రంగా ఉందని, ఫీజులు అధికంగా ఉన్నాయని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని రవి ఆరోపించారు.

నేడు టాలెంట్ టెస్ట్

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక విజయనగరం వీధిలోని శశాంక్ కోచింగ్ సెంటర్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శశాంక్ ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థుల కోసం రీజనింగ్, అర్థమేటిక్, ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లపై ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 4, 5 తరగతుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9052902589 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

అంధులకు సేవ దైవ కార్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : అంధులకు సేవ చేయడం దైవకార్యమని జీవన జ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు గురుదేవ్ రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాయలసీమ ఫర్నీచర్స్ వద్ద శనివారం గాజులపల్లె పెద్దసుబ్బయ్య, పెద్దసుబ్బమ్మ సేవాసంస్థ ఆధ్వర్యంలో 49 మంది అంధులకు ఒక్కొక్కరికి రూ.200 చొప్పున పింఛన్ అందచేశారు. అలాగే శ్రీరాములు, వరదరాజులు, పెంచలయ్యలు ఒక్కొక్కరు రూ.100 చొప్పున, సుబ్బరత్నమ్మ, శ్రీనివాసులు, దీపికారెడ్డి, ధీరజ్‌రెడ్డి, మాలతి, కొండయ్యలు ఒక్కొక్కరు రూ.50 చొప్పున 49 మంది అంధులకు అందించారు. సంస్థ అధ్యక్షుడు గాజులపల్లె రామచంద్రుడు, విశ్రాంత ఉద్యోగులు గోవిందరాజులు, నరసింహులు, శివశంకర్, మహబూబ్ బాష, రెహమాన్, సుబ్బరాయుడు, రమణ పాల్గొన్నారు.

వసంతపేట హైస్కూల్‌కు కంప్యూటర్లు వితరణ



కౌన్సిలర్ మోతుకూరి జయలక్ష్మిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రొద్దుటూరు : వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌కు 29వ వార్డు కౌన్సిలర్ మోతుకూరి జయలక్ష్మి బాలకృష్ణ రెండు కంప్యూటర్లు వితరణగా ఇచ్చారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి హాజరయ్యారు. మంచి హృదయంతో విద్యార్థులకు సాయం అందించిన కౌన్సిలర్ దంపతులను వైస్ చైర్మన్ అభినందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కౌన్సిలర్ జయలక్ష్మిని సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరాల రామారెడ్డికి ఉత్తమ సాహిత్యవేత్త అవార్డు



నరాల రామారెడ్డిని ఉత్తమ సాహిత్యవేత్త అవార్డుతో సత్కరిస్తున్న నాటా చైర్మన్, అధ్యక్షుడు

ప్రొద్దుటూరు : పట్టణానికి చెందిన ప్రముఖ అవధాని డాక్టర్ నరాల రామారెడ్డి ఉత్తమ సాహిత్యవేత్త అవార్డు అందుకున్నారు. ఉత్తర అమెరికా డల్లాస్‌లో జరుగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) మహాసభల్లో నరాల రామారెడ్డి పాల్గొన్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన నాటా చైర్మన్ డాక్టర్ ప్రేమ సాగర్ రెడ్డి, అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రాఘవరెడ్డి నరాల రామారెడ్డికి శనివారం ఉత్తమ సాహిత్య వేత్త అవార్డుతో ఘనంగా సత్కరించారు.

జగనన్న సురక్ష ప్రజలకు వరం



ప్రొద్దుటూరు: సర్టిఫికెట్లు ఇస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి



దువ్వూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



పోరుమామిళ్ల : ధృవీకరణ పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరంలాంటిదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చెన్నమరాజుపల్లె గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. అర్హత ఉండి రాకపోయిన వారు ఉంటే జగనన్న సురక్షలో అధికారులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు అడగవచ్చునన్నారు. ఈ గ్రామ పంచాయతీకి సంబంధించి వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం 387 మంది దరఖాస్తులు చేసుకోగా 385 మందికి గ్రామ సభలో సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. గతంలో సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేస్తే వీఆర్‌ఓ, ఆర్ఐ, తహసీల్దార్ సంతకాలు చేయాలంటే చాలా ఇబ్బందులు పడేవారని చెప్పారు. కాళ్లరిగేలా తిరగంతోపాటు డబ్బు కూడా ఖర్చు పెట్టుకోవాల్సి వచ్చేదన్నారు. అలాంటిది వలంటీర్ల ద్వారా దరఖాస్తు పంపిన 24 గంటల్లోనే సర్టిఫికెట్ మంజూరు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, జెడ్పీ వైస్ చైర్పర్సన్ జేష్టాది శారద, తహసీల్దార్ నజీర్ అహ్మద్, ఎంపీడీఓ కుళ్లాయమ్మ, ఎంఈఓ సావిత్రమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగభరత్‌రెడ్డి, ఆర్ఐ నాగమోహన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు నశ్యం శ్రీనివాసులు, షరీఫ్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ భాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

■ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి, రెండు వార్డుల్లో జరిగిన జగనన్న సురక్ష శిబిరాల్లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పాల్గొని దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కౌన్సిలర్లు పందిటి సరోజ, ద్వార్సల భారతి మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్సల భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ద్వార్సల గురునాథరెడ్డి, ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ లబ్ధి

రాజుపాళెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్షతో అర్హులందరికీ లబ్ధి చేకూరనుందని నియోజకవర్గ ప్రత్యేకాధికారి రామమోహన్ అన్నారు. మండలంలోని అర్కటవేముల గ్రామంలో శనివారం జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. సచివాలయంలో ఉన్న కంప్యూటర్, ప్రింటర్స్‌ని పరిశీలించి, ఏఏ అర్జీలు ఎన్ని వచ్చాయని వలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని రకాల సేవలు అందుతున్నాయని, గ్రామప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

అనంతరం అర్జీ దారులకు వివిధ రకాల పత్రాలను నియోజకవర్గ ప్రత్యేకాధికారి, మండల ప్రత్యేకాధికారి రాఘవేంద్ర కుమార్, తహసీల్దార్ ఇందిరా రాణి, ఎంపీడీఓ సయ్యదున్నీసా, వైఎస్సార్‌సీపీ నాయకుడు సిద్ది వెంకట రమణారెడ్డిలు పంపిణీ చేశారు. సచివాలయ కన్వనర్ వెలవలి శేఖర్ రెడ్డి, ఏఓ శివరామకృష్ణా రెడ్డి, ఈఓపీఆర్డీ ఆలీఖాన్, ఏపీఓ గంగయ్య, పశువైద్యాధికారి నారాయణరెడ్డి, పంచాయితీ కార్యదర్శి సురేంద్ర, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మైదుకూరు : జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందే అవకాశం ఏర్పడిందని జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ అన్నారు. మైదుకూరు మండలం అన్నలూరు గ్రామ సచివాలయం వద్ద శనివారం ఆయన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, ఏఓ లక్ష్మీప్రసన్న, సర్పంచ్ ఎం.శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ శీర్ల గంగమ్మ అర్హులకు సర్టిఫికెట్లను అందజేశారు. పీఆర్ ఏఈ మధుసూదన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి, గల్లా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని వినాయకనగర్‌లో ఉన్న 8వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, కమిషనర్ వై.రంగస్వామి పాల్గొని పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు.

దువ్వూరు : మండల పరిధిలోని చింతకుంట గ్రామ సచివాలయం–1లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి లంచం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. చింతకుంట గ్రామంలో అధిక శాతం ముస్లింలు ఉన్నారని, వారి కోసం రూ.1.20 కోట్లతో త్వరలో షాదిఖానా నిర్మాణం చేపడుతామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ధృవీకరణ పత్రాలను దరఖాస్తుదారులకు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఓబులేసు, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, తహసీల్దార్ రమకుమారి, గ్రామ ఉపసర్పంచ్ కోగటం వీరారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు చెన్నూరు ఖాదర్‌బాషా, ఎంపీటీసీలు ఖాదర్‌బాషా, ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాపాడులో..

చాపాడు : మండలంలోని పల్లవోలు గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 386 మంది దరఖాస్తుదారులకు వివిధ రకాల ధృవీకరణ పత్రాలను మండల ప్రత్యేక అధికారి సురేష్ రెడ్డి అందజేసి మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణవేణి, ఉప మండల అధ్యక్షురాలు సుందరమ్మ, మండల వ్యవసాయాధికారి మ్యాగి, పంచాయతీ కార్యదర్శి రాము, వీఆర్‌ఓ ఇస్మాయిల్, గ్రామ సర్పంచ్ ప్రసాద్, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చాపాడు : గ్రామాల్లో ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తున్నామని మండల వైద్యాధికారి శ్రీవాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్ దగ్గర శనివారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మహదేవ యాదవ్, ఎఫ్‌పీసీ పర్యవేక్షకుడు భాస్కర్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలు జగనన్న సురక్ష పథకం ద్వారా ఉచితంగా అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శనివారం రంగసముద్రం 1వ సచివాలయంలో జగనన్న సురక్ష పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రజలు వారికి అవసరమైన కుల, ఆదాయ, జనన, మరణ సర్టిఫికెట్లు, భూ హక్కు పత్రాలు, ఆధార్ అనుసంధానం, రేషన్‌కార్డు చేర్పులు, మార్పులు తదితర పత్రాల కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో సచివాలయాల ఏర్పాటుతో ఎంతో సౌలభ్యం చేకూరిందన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా నెల రోజులు వలంటీర్లతో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారికి అవసరమైన పత్రాలు ఇస్తున్నామన్నారు. రంగసముద్రం పంచాయతీలో 950 దరఖాస్తులు వచ్చాయని, వాటిని స్క్రూటినీ చేసి అర్హులైన వారందరికీ సర్టిఫికెట్లు ఇస్తున్నామన్నారు. సభలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కొంతమందికి ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు సీఎం బాషా, చెన్ను రాజశేఖర్, సచివాలయాల మండల కన్వీనర్ కల్లూరి రమణారెడ్డి, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ కల్వకూరి రమణ, గిరిప్రణీత్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, మండల అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ ప్రారంభం

మండలంలోని సిద్దవరం, చల్లగిరిగెల సచివాలయాల ఆవరణలో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ భవనాలకు శనివారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రారంభం చేశారు. అనంతరం గానుగపెంటలో రైతు భరోసా కేంద్రానికి ప్రారంభం చేశారు. రెండు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ చంద్రహాసరెడ్డి, డాక్టర్ మేరీ ఎలీసా, ఆరోగ్య విద్యాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేని అర్హులను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చడానికే జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి, అడా చైర్మన్ సింగసాని గురుమోహన్‌లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లె సచివాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్.వి.సాయికృష్ణ, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తా లక్ష్మీదేవి, కౌన్సిలర్ రామ్మోహన్, వార్డు ఇన్‌చార్జిలు నారాయణరెడ్డి, అనిల్, సుబ్బారెడ్డి, రవిచంద్రారెడ్డి, రామచంద్రనాయుడు, శ్రీనివాసులనాయుడు, హసాన్, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అందరికీ పథకాలు అందించడమే లక్ష్యం

అర్హులైన వంద శాతం మందికి ప్రభుత్వ పథకాలు అందించాలనే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని జెడ్పీటీసీ వంకెలచిన్నపోలిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పుట్టాయపల్లె పంచాయతీలోని సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీరీ వ్యవస్థ ద్వారా 98 శాతం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. అనంతరం ధృవీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, చిన్న సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీలు వెంకటేశ్వర్‌రెడ్డి, పోలిరెడ్డి, తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : సోమిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం 3లోని నరసన్నపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సర్పంచ్ ఎస్.రామయ్య పాల్గొన్నారు.

కాశినాయన : జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పోలమ్మ, ఎంపీడీఓ మైథిలిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గొంటువారిపల్లె సచివాలయంలో జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు 11 రకాల ధృవీకరణ పత్రాలను అర్హులైన వారికి ఉచితంగా అందజేశారు. మండల ప్రత్యేకాధికారి నాగభూషణం, తహసీల్దారు రామచంద్రుడు, సచివాలయాల మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, వైస్ ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్యాచారి, స్థానిక సర్పంచ్ పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కలసపాడు : పేదలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మహబూబ్‌బీ అన్నారు. శనివారం మండలంలోని ఎగువ రామాపురం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం పరిధిలోని 164 మందికి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి, ఏఈ పాల్గొన్నారు.



రాజుపాళెం: అర్కటవేములలో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి రామమోహన్



పల్లవోలులో పత్రాన్ని అందిస్తున్న మండల ప్రత్యేక అధికారి సురేష్‌రెడ్డి



బద్వేల్ అర్బన్: ధృవీకరణపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, అడా చైర్మన్



కలసపాడు: ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కాశినాయన: సర్టిఫికెట్‌ను అందిస్తున్న దృశ్యం

ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి



కొత్తబస్వాపురంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ అందుతుందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని సోమిరెడ్డిపల్లె 3 గ్రామ సచివాలయం పరిధిలో కొత్తబస్వాపురం, తెలుగుగంగ కాలనీలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలపై ఆరా తీశారు. ఆయా గ్రామాల ప్రజలు తాగునీరు, సీసీ రోడ్లు కావాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, సర్పంచ్ ఎస్ రామయ్య, ఎంపీటీసీ మనోహరాచారి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, డీటీ జాన్సన్, మాజీ సర్పంచ్ బి.కృష్ణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వీరా, సోమయ్య, ఉమాపతి, భాస్కర్‌రెడ్డి, నాగార్జున, తదిరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ప్రతి గడపకు



పథకాల లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

పోరుమామిళ్ల : ప్రజల ఇబ్బందులు తెలుసుకొనేందుకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతవరకు అందాయి? తెలుసుకొనేందుకే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం రాజాసాహెబ్‌పేట పంచాయతీ తిరువెంగళాపురంలో గడప గడప కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సంక్షేమ బావుటాను అందజేశారు. ఈ సందర్భంగా తిరువెంగళాపురంలో బోర్లల్లో ఉప్పునీరు వస్తోందని, మంచినీటి సదుపాయం కల్పించాలని, ప్రధాన రహదారి నుంచి ఊర్లోకి సిమెంట్ రోడ్డు వేయించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యపై అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, సచివాలయాల మండల కన్వీనర్ రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చెన్ను రాజశేఖర్, సర్పంచులు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ ఓబులపతి, యూత్ కన్వీనర్ గిరిప్రణీత్‌రెడ్డి, పంచాయతీ నాయకులు రవిచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మండల అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యుత్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఏపీఎస్పీడీసీఎల్ ఏఈలు

బద్వేలు అర్బన్ : విద్యుత్, విద్యుత్ పరికరాలను వాడటంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ ఏఈలు మేరీ షర్మిలరాణి, ఎం.చిన్నయ్యలు పేర్కొన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏడీఈ రవిచంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ గృహోపకరణాలైన ఏసీలు, ఫ్రిజ్‌లు, ఇతరత్రా పరికరాల నుంచి అసాధారణమైన శబ్దాలు వచ్చినప్పుడు నైపుణ్యం కలిగిన వారితోనే మరమ్మతులు చేయించుకోవాలని సూచించారు. ఇంటికి ఎర్తింగ్ ఇచ్చినప్పుడు కనీసం రెండు ఎర్త్ ఎలక్ట్రోడ్‌లను అమర్చాలన్నారు. ఎవరైనా విద్యుత్‌షాక్‌కు గురైన సమయంలో వారిని తాకకుండా ఎండుకర్రతో విద్యుత్ పరికరం నుంచి వారిని తప్పించాలని, ముఖ్యంగా పొలాల వద్ద వ్యవసాయ బోర్లు, పంపుసెట్లకు ఉన్న స్విచ్‌బోర్డులకు తప్పనిసరిగా ఎర్త్ వాడటంతో పాటు తడి చేతులతో, నీటిలో నిలబడి స్విచ్‌లను తాకకూడదన్నారు. లైన్‌మెన్లు మల్లికార్జున, నాగసుబ్బారెడ్డి, వలి, దినేష్, బాబ్జాన్, లైన్ ఇన్‌స్పెక్టర్ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఖైదీలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

కడప అర్బన్: ఖైదీలు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలను తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ సెక్రటరీ, జడ్జి ఎం. ప్రదీప్ కుమార్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం కడప కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కేంద్రకారాగారంలను జడ్జి ప్రదీప్‌కుమార్, తమ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రదీప్‌కుమార్ పురుషుల కేంద్రకారాగారంలో మానసిక వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలతో మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో మందులను వాడాలని సూచించారు. వైద్యులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉచిత న్యాయసహాయం గురించి వివరించారు. పురుషుల, మహిళా కేంద్రకారాగార జైలర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

ఖాజీపేట : విద్యార్థి మృతికి బాధ్యులను చేస్తూ భీరం శ్రీధర్‌రెడ్డి యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని, విద్యార్థి కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని భారత ప్రజాతంత్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ డిమాండ్ చేశారు. సోహిత్ మృతి బాధాకరమన్నారు.

రైతుకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

బ్రహ్మంగారిమఠం : పంటల సాగుకోసం బ్రహ్మంసాగర్‌నుంచి రైతుకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం బ్రహ్మంసాగర్ ఎడమకాలువకు 200 క్యూసెక్కులు, కుడి కాలువకు 100 క్యూసెక్కుల నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. అనంతరం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రహ్మంసాగర్ ఆయకట్టు రైతులకు రెండు కార్ల పంటకు గత ఏడాది నీరు అందించడం జరిగిందన్నారు. ఈ ఏడు కూడా బి.మఠం, కాశినాయణ, కల్సపాడు, బి.కోడూరు, పోరుమామిళ్ళ, అట్లూరు, మండలాల రైతులకోసం ఖరీఫ్ పంటకు నీరు విడుదలచేయడం జరిగిందన్నారు. శ్రీశైలం, పోతిరెడ్డిపాడు నుంచి వచ్చే కాలువ పనులు పూర్తి కావడంతో సాగర్‌కు నీరు అధికంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో తెలుగు గంగ ఇన్‌చార్జి ఎస్ఈ డి.వెంకటరామయ్య, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు సుబ్బిరెడ్డి, సర్పంచ్ రామయ్య, బి.కోడూరు సింగల్‌విండో అధ్యక్షుడు ఓ ప్రభాకర్‌రెడ్డి, బి.కోడూరు, కాశినాయణ, బి.మఠం మండలాలకు చెందిన నాయకులు రైతులు, తెలుగుగంగ పోరుమామిళ్ళ, బద్వేల్, మైదుకూరు, బి.మఠం డివిజన్ల అధికారులు పాల్గొన్నారు.

బాలసుబ్బారెడ్డి సేవలు అభినందనీయం



బాలసుబ్బారెడ్డికి ఉద్యోగ విరమణకు సంబంధించిన సర్టిఫికెట్‌ను అందిస్తున్న ఈఈ రామిరెడ్డి

మైదుకూరు : స్థానిక విద్యుత్ కార్యాలయంలో లైన్‌మెన్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన బాలసుబ్బారెడ్డి సేవలు అభినందనీయమని మైదుకూరు ట్రాన్స్‌కో ఈఈ జీవీ రామిరెడ్డి అన్నారు. శుక్రవారం విద్యుత్ కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. వినియోగదారులకు ఎంతో సహాయకారిగా ఉంటూ నిరంతర విద్యుత్ సేవలు అందివ్వడంలో తన వంతు కృషి చేశారని ఈఈ తెలిపారు. బాలసుబ్బారెడ్డి, ఆయన సతీమణి భోగీశ్వరిదేవిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈలు రామభద్రయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

శివాపాడు : ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. చాపాడు మండలం పెద్ద గురువలూరు పంచాయతీ ఓబుళరెడ్డిపేట గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు దస్తగిరి, మహబూబ్‌బీ దంపతుల కుమారుడు సుభాని గత ఏడాది మిద్దెపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ బాలుడికి ప్రభుత్వం రూ.1.50 లక్షలు మంజూరుచేసింది. శనివారం ప్రొద్దుటూరు దస్తగిరి దంపతులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందించారు.